ఎంటర్‌ప్రైజెస్‌లో అగ్ని ప్రమాదం

- రూ.10 లక్షల ఆస్తినష్టం

నాగర్‌కర్నూల్, మే 18: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మల్లికార్జున ఎంటర్‌ప్రైజెస్‌లో శుక్రవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నది. స్థానికుల వివరాల మేరకు ఎంటర్‌ప్రైజెస్ షాపులో ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మంటలు రావడంతో చుట్టుపక్కల వారు గమనించి యజమానికి సమాచారం అందించారు. యజమాని మణిదీప్ అందుబాటులో లేకపోవడంతో షాపులో పని చేసేవారిని రప్పించి మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో రెండు ఎయిర్ కూలర్లు, ఎలక్ట్రికల్ వస్తువులు, ఆరు సెంట్రల్ ఏసీలు దగ్ధమైనట్లు తెలిపారు. ప్రమాదంలో సుమారు రూ.10లక్షల వరకు ఆస్తినష్టం జరిగినట్లు యజమాని మణిదీప్ తెలిపారు.

మద్యం దుకాణంలో చోరీ

కనకదుర్గ వైన్స్‌లో డాగ్ స్క్వాడ్‌తో పరిశీలిస్తున్న పోలీసులు

గోపాల్‌పేట, మే 18: మండల కేంద్రంలోని వైన్ షాపులో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి క్యాష్ కౌంటర్‌లో ఉన్న రూ.25వేల నగదు దొచుకెళ్లారు. ఎస్సై హరి ప్రసాద్ కథనం మేరకు.. శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు మండల కేంద్రంలోని చాకల్‌పల్లి రోడ్డులో ఉన్న కనకదుర్గ వైన్ షాపు పైకప్పును ఆక్సా బ్లేడుతో కట్ చేసి లోపకికి చొరబడ్డారు. క్యాష్ కౌంటర్‌లో ఉన్న రూ. 25వేల నగదు, మద్యం బాటిల్స్ ఎత్తు కెళ్లారు. శనివారం ఉదయం వైన్ షాపు క్యాషియర్ యుగేందర్‌గౌడ్ వెళ్లి చూడగా పైకప్పు రేకులు తొలగించినట్లు కనిపించాయి. అనుమానం వచ్చి క్యాష్ కౌంటర్ వద్దకు వెళ్లి చూడగా.. అందులో ఉన్న నగదు కనపడలేదు. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీంను రప్పించి పరిశీలించారు. యుగేందర్‌గౌడ్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవాబ్‌పేట, మే 18 : మండలంలోని గురుకుంట శివారులో శనివారం ద్విచక్ర వాహనం, ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో జడ్చర్ల మండలం పోలేపల్లికి చెందిన బొజ్జ శ్రీశైలం(50) మృతిచెందినట్లు ఎస్సై అభిషేక్‌రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం పోలేపల్లికి చెందిన శ్రీశైలం నవాబ్‌పేట నుంచి కొల్లూరు వైపు బైక్‌పై వెళ్తున్నాడు. గురుకుంట వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొట్టడంతో తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించినట్లు వెల్లడించారు.

ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

ఊట్కూర్, మే 18 : ఉరేసుకొని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని నిడుగుర్తిలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం నిడుగుర్తికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు చాకలి రఘువీర్, అరుణ దంపతులకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు మణికంఠ (26) ఓ ప్రైవేట్ దవాఖానలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. నాలుగు రోజుల కిందట హైదరాబాద్‌కు వెళ్లి శుక్రవారం రాత్రి స్వగ్రామానికి వచ్చాడు. అర్ధరాత్రి గ్రామ శివారులో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం పశువుల కాపరులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. కాగా, ఘటనా స్థలంలో మృతుడి వద్ద ఉన్న బ్యాగ్‌ను పరిశీలించగా, తన చావుకు ఎవరూ కారణం కాదని రాసిన లేఖను గుర్తించారు. ఈ విషయమై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

రైలుకింద పడి వృద్ధురాలు

జడ్చర్ల టౌన్, మే 18 : మండలంలోని గొల్లపల్లి రైల్వేస్టేషన్ శివారులో గుర్తు తెలియని వృద్ధురాలు(65) రైలు కిందపడి మృతిచెందింది. మహబూబ్‌నగర్ రైల్వే ఎస్సై అక్బర్ కథనం ప్రకారం.. జడ్చర్ల మండలం గొల్లపల్లి రైల్వేస్టేషన్ శివారులో 86/12 కిలోమీటర్ రాయి వద్ద రైలు పట్టాల పక్కన గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహాన్ని శనివారం రైల్వేసిబ్బంది గుర్తించారన్నారు.

మృతురాలి కుడిచేతిపై హిందీలో పచ్చబొట్టు ఉందని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్‌నగర్ సర్కారు దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్సై తెలిపారు.

లక్ష్మీనారసింహస్వామి ఆలయానికి విరాళం

తిమ్మాజిపేట, మే 18 : మండలంలోని అప్పాజిపల్లి లక్ష్మీనారసింహస్వామి ఆలయానికి హైదరాబాద్‌కు చెందిన శ్రీలత, చెన్నారెడ్డి దంపతులు శనివారం రూ.1,00,116 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరుగనున్న ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయానికి విరాళం అందజేశారు.

Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.70 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS Br.Mahabubnagar. ...Disputant
And
A. Srikanth Goud and others ...Opponents
NOTICE
To
1. A . Srikanth Goud, S/o A. Thirupathaiah, aged 35 years,Occ: Pro. Sri Maythri Traders at Rani Gunj at Secundrabad R/o H.No. 4-115, Manganur (V), Bijinepally (M), Nagarkurnool ...Opponents
Claim for Recovery of Rs. 2,08,310/- (Rupees Two lakhs Eight thousand Three hundred Ten only)
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 25-05-2024 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

ఐటీఐ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

గద్వాల అర్బన్, మే 18: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కాలేజీల్లో మొదటి విడుత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ కాలేజీ ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ సత్యనారాయణ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన తెలియజేస్తూ 2024-25, 2024-26 విద్యా సంవత్సరంలో ఎన్‌సీవీటీ పాట్రన్ కింద ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ వివిధ కోర్సుల్లో అడ్మిషన్ కొరకు కింద తెలిపిన ట్రేడ్లలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రిషన్ 2 ఏండ్లు, ఫిట్టర్ 2, డ్రాట్స్మన్ 2, ఎలక్ట్రానిక్స్ మెకానిక్ 2, మెకానిక్ డిజిల్ 1, కోప 1, కోర్సులకు ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714-All
HOUSE FOR SALE
★Mahaboobnagar, Kamala Nehru Cly. Bayamma Thota, Indp. House 372 Yds. House No. 1-4-130/4/A9, E/F, 2000 Sft. Ph: 9949918256, 9440295825.
NT-327835
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన విద్య

బిజినేపల్లి : విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు

బిజినేపల్లి, మే 18: ప్రభుత్వ కళాశాలల్లో మెరుగైన విద్య అందించనున్నట్లు పాలెం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్‌గౌడ్ అన్నారు. కళాశాల అధ్యాపక బృందం మొదటి సారి అడ్మిషన్ల ప్రచారంలో భాగంగా శనివారం మండలంలోని శాయిన్‌పల్లి, మహదేవునిపేట గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి తల్లి దండ్రులకు అవగాహన కల్పించారు. ప్రైవేట్ కళాశాలల కంటే ప్రభుత్వ కళాశాలల్లో అర్హత, అనుభవం కలిగిన అధ్యాపకులచే మంచి విద్య అందిస్తామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు మదన్‌మోహన్ రెడ్డి, సుప్రజాత, మహ్మద్‌గౌస్, వెంకట య్య, నర్సింహ,పద్మజ, వినోద్, రామకృష్ణ ఉన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటటౌన్, మే 18: ప్రభుత్వ కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే మెరుగైన విద్య అందుతున్నదని అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ కో ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ దాసరి రాజశేఖర్ అన్నారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో మెరుగైన విద్యతో పాటు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, సంవత్సరం అనంతరం స్కాలర్‌షిప్, హాస్టల్ వసతి వంటి సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. చదువుతో పాటు మానసికోల్లాసం కోసం క్రీడలు, ఎన్ఎస్ఎస్ వంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. కళాశాల ప్రారంభం కాకముందే పదో తరగతి పాసైన ప్రతి విద్యార్థి ఇంటికి వెళ్లి అధ్యాపకులు వెళ్లి ప్రభుత్వం కల్పించే ఉచిత ఇంటర్ విద్య మరియు సౌకర్యాలను వివరిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకుడు దాసరి సైదులు, అధ్యాపకులు వెంకటయ్య, సుదర్శన్, రాజేంద్రప్రసాద్, మహేశ్వర్‌రెడ్డి, లైబ్రేరియన్ వసీయోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటటౌన్ : ప్రభుత్వ కళాశాలలో చేరాలని విద్యార్థులకు సూచిస్తున్న అధ్యాపకులు

ధాన్యం కొనుగోలులో అలసత్వం వహిస్తే చర్యలు

- అదనపు కలెక్టర్ సీతారామా రావు
- పెంట్లవెల్లి, కొల్లాపూర్‌లోని కేంద్రాల పరిశీలన

పెంట్లవెల్లి, మే18: వరి ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ సీతారామారావు అన్నారు. మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మండల కేంద్రం సమీపంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షానికి తడిసిన ధాన్యాని రైతులు ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కప్పి ఉంచేందుకు కవర్లు లేవని రైతులు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడి 20 టార్పాలిన్ కవర్లు అందజేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాని వెంటనే మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. వర్ష సూచన మేరకు రైతులు అప్రమత్తంగా ఉండి ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవింధంగా కొల్లాపూర్, మాచినేనిపల్లి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈయన వెంట తాసీల్దార్లు హిమబిందు, శ్రీకాంత్, ఏపీఎం గౌస్ ఉన్నారు.

పెంట్లవెల్లిలో వర్షానికి తడిచిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సీతారామా రావు

భక్తిశ్రద్ధలతో వాసవీమాత జయంత్యుత్సవాలు

కల్వకుర్తి : అమ్మవారి డోలారోహణ సేవలో పాల్గొన్న భక్తులు

అచ్చంపేటటౌన్ : వాసవీ మాత పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

కల్వకుర్తి, మే 18 : కల్వకుర్తి పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో శనివారం వాసవీమాత జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అమ్మవారి జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని వేకువజామున వాసవీమాతకు అభిషేకాలు నిర్వహించారు. గీతా పారాయణం, హనుమాన్ చాలీసా పఠనం అనంతరం అమ్మవారికి పల్లకీసేవ నిర్వహించారు. సామూహిక కుంకుమార్చనలు, వాసవీమాత పారాయ పఠనం తర్వాత వాసవీమాతకు డోలాహరణం కార్యక్రమాన్ని చేపట్టారు. జయంతి ఉత్సవాలలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులకు భోజన ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ చైర్మన్ జూలూరి రమేశ్‌బాబు, ఆర్యవైశ్య బృందం సభ్యులు శ్రీధర్, జగదీశ్వర్, శ్రీనివాస్, ఆంజనేయులు,అశోక్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేటటౌన్, మే 18 : పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం వాసవీమాత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 102 కలషాలతో అమ్మవారి మూలవిరాట్, ఉత్సవ మూర్తులకు అభిషేకం, లక్షపుష్పార్చన, ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ఉంచి భజన సంకీర్తనల మధ్య పట్టణంలో పురవీధుల గుండా ఊరేగించారు. అనంతరం అలయ ఆవరణలోని కోనేరులో అవభృత స్నానం చేయించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కొరివి చంద్రశేఖ, ప్రధాన కార్యదర్శి పాపిశెట్టి బాలరాజు, కోశాధికారి కామిశెట్టి శ్రీనివాసులు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు ఆకుతోట లక్ష్మీనారాయణ, ట్రస్ట్ ప్రతినిధులు చంద్రకుమార్, కర్ణస్వామి, వాడకట్టు వినోద్, పొలిశెట్టి నరేశ్, మహిళా మండలి ప్రతినిధులు సౌజన్య, సంధ్యారాణి భక్తులు పాల్గొన్నారు.

చారకొండలో..

చారకొండ, మే 18: మండల కేంద్రంలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం వాసవిమాత జయంతిని ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు వాసవీమాతకు ప్రత్యేక పూజలు చేశారు.

కార్యక్రమంలో వీరబొమ్మ అనిత, దామెర లక్ష్మి, తోట సంతోష, వర్షిణి, యశ్శ్వీని పాల్గొన్నారు.

విత్తనాలే కీలకం

- వానకాలం సాగుకు రైతులు సిద్ధం
- 70 నుంచి 85శాతం మొలక వస్తే నాణ్యమైనవి
- విత్తన శుద్ధి తప్పనిసరి

మూసాపేట, మే 18: వానకాలం సీజన్ ఆరంభం కాబోతుంది. గురువారం కురిసిన వర్షంతో వాతావరణం కాస్త చల్లబడింది. మరోసారి భారీ వాన కురిస్తే విత్తనాలు వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే పొలాలను దుక్కి చేసుకుని విత్తనానికి సిద్ధం చేస్తున్నారు. మొన్నటి వరకు ఎండల నేపథ్యంలో బయటికి రాని రైతులు గాలివానలు మొదలవడంతో రైతాంగం పొలంబాట పట్టారు. పంటలు బాగా పండి దిగుబడి వస్తేనే రైతులకు లాభాలు వస్తాయి. అందుకు మూలం విత్తనం. దీనికి విత్తనాల ఎంపిక కీలకంగా మారనుంది. నాసిరకం విత్తనాలు ఎంపిక చేసుకుంటే రైతులు తెగుళ్ల బెడద, పంట ఎదుగుదల లేకపోవడం, దిగుబడి రాకపోవడం వంటి సమస్యలు వస్తాయి. ఎరువులు, మందులు ఎంత వాడినా ఖర్చు పెరుగుతుందే కానీ ఆశించినంత ఉపయోగం, దిగుబడి ఉండదు. అందుకు రైతులు విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రధానంగా వానకాలంలో వరి, మొక్కజొన్న, నువ్వులు, మినుములు, పెసర, కంది, వేరుశనగ, చిక్కుడు, పొద్దుతిరుగుడు తదితర సంప్రదాయ పంటలు సాగుచేస్తారు. మేలు రకం విత్తనాలు ఎంపిక చేసుకోవడం.. అనుసరించాల్సిన జాగ్రత్తలు తెలుసుకుందాం.

నాణ్యమైన విత్తన లక్షణాలు..

విత్తనాల్లో సాధారణ, సంకరజాతి రకాలు ఉంటాయి. ఏ పంటలోనైనా ఏ వంగడానికైనా జన్యు స్వచ్ఛత, భౌతిక స్వచ్ఛత, విత్తన నాణ్యతను నిర్ణయిస్తాయి. జన్యు స్వచ్ఛత కంటికి కనబడదు. భౌతిక స్వచ్ఛతను గింజ పరిమాణం, రంగు, మెరుపు వంటి లక్షణాలను బట్టి తెలుసుకోవచ్చు. విత్తనాలతో పాటు కలిసి వచ్చే కలుపు విత్తనాలు, దుమ్ము, దూళి కలిసి ఉంటాయి. మేలు రకం విత్తనాలు ఉంటే వరి, మొక్కజొన్న, నువ్వులు వంటి విత్తనాల్లో 80శాతం వరకు మొలకలు రావాలి. జొన్న, మినుము, పెసర, కంది విత్తనాల్లో 75శాతం, వేరుశనగ, సోయాచిక్కుడు, పొద్దుతిరుగుడులో 70శాతం వరకు మొలకలు రావాలి. లేదంటే కల్తీ ఉన్నట్లే అని నిపుణులు సూచిస్తున్నారు.

విత్తన సేకరణలో పాటించాల్సిన జాగ్రత్తలు

విత్తనాలు కొనేముందు ప్రధానంగా అవి సాగు చేయదలిచిన ప్రాంతం, నేలలో ఈసీజన్‌కు అనుకూలమా? కాదా అనేది వ్యవసాయాధికారులను అడిగి తెలుసుకోవాలి. సూచనలు తీసుకోవాలి. విత్తనాలు వ్యవసాయ విశ్వవిద్యాలయం కానీ, వ్యవసాయ శాఖ కానీ సిఫార్సు చేసినవి అయితేనే మంచిది. ప్రైవేటు కంపెనీలు తయారు చేసిన విత్తనాలను చెక్ చేయాలి. మేలు రకం విత్తనాలకు ప్రభుత్వ విత్తనాభివృద్ధి సంస్థ నుంచి కానీ, వ్యవసాయ పరిశోధన కేంద్రాల నుంచి కానీ, వ్యవసాయ శాఖ వారిచే గుర్తింపు పొందిన లైసెన్స్ గల డీలర్ల నుంచి కొనుగోలు చేయాలి. విత్తనంతో పాటు పూర్తి వివరాలతో కూడిన కంపెనీ బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలి. విత్తనాలు కొనుగోలు చేసిన ఖాళీ సంచులతో పాటు, బిల్లును దిగుబడి వచ్చే వరకు భద్రంగా దాచి ఉంచాలి. కల్తీ విత్తనాలు అని తేలితే ఈ ఆధారాలతో నష్టపరిహారం పొందడానికి వీలు ఉంటుంది. హైబ్రీడ్ సాగు చేయాలనుకుంటే ఆ పంట నుంచి వచ్చిన విత్తనాలకు ఎఫ్ -2 అని ఉంటుంది. వాటిని వాడడం వలన దిగుబడి తగ్గే అవకాశం ఉంటుంది.

తెగుళ్ల నివారణకు విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలి.



ప్యాకింగ్ విత్తనాలే తీసుకోవాలి

రైతులు విత్తనాలను తప్పనిసరిగా లైసెన్స్ పొందిన దుకాణాల్లోనే కొనుగోలు చేయాలి. లూజు విత్తనాలు తక్కువ ధరకే వస్తాయని కొనుగోలు చేయవద్దు. ఎవరైనా లూజు విత్తనాలు విక్రయిస్తే స్థానిక వ్యవసాయాధికారికి సమాచారం ఇవ్వాలి. విత్తనాలు కొన్నచోట తప్పనిసరిగా బిల్లు తీసుకొని భద్రపరుచుకోవాలి. విత్తనాలు కల్తీ అని తెలితే వారితో నష్టపరిహారం పొందడం కోసం హక్కు, అవకాశం ఉంటుంది. విత్తనాలు విత్తే ముందు స్థానిక ఏఈవోను సంప్రదించాలి. ఆ నేలలో మీరు వేయాలనుకునే పంట అనుకూలమా? కాదా అనేది వారు సూచిస్తారు. అలాగే చిరుజల్లులు పడిన వెంటనే విత్తనాలు వేయకూడదు. పొలం సుమారుగా 9ఇంచుల వరకు తడవాలి. తగినంత తేమ ఉండాలి. లేదంటే మొలకలు ఆశించిన స్థాయిలో రావు.

– యశ్వంత్ రావు, ఏడీఏ

సర్క్యూలర్ 333 రద్దు చేయాలి

చారకొండ, మే 18: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనుల్లో నేషనల్ మానిటరింగ్ మొబైల్ సిస్టం విధానం అమలు కోసం తెచ్చిన 333 సర్క్యూలర్‌ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాలస్వామి డిమాండ్ చేశారు. శనివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉపాధిహామీ పనులకు నిధులు కుదిస్తూ ఆన్‌లైన్ ఫొటోస్ అప్లోడ్ పేరుతో ఉపాధి హామీ పనికి కూలీలను దూరం చేసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. కూలీలకు గడ్డపార, పారా, టెంట్లు, మెడికల్ కిట్లు, తాగునీరు వంటి సౌకర్యాలను కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కూలీలకు రోజుకు రూ. 600 కూలి చెల్లించి, 200 రోజుల పని దినాలను పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కూలీలకు బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. సమావేశంలో నాయకులు రాములు, వెంకటయ్య, అంజయ్య , ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఎస్సైని సస్పెండ్ చేయాలి

నాగర్‌కర్నూల్, మే 18: తెలకపల్లికి చెందిన ఆటో డ్రైవర్ వెంకటయ్య ఆత్మహత్యకు కారణమైన నాగర్‌కర్నూల్ ఎస్సై గోవర్ధన్‌ను సస్పెండ్ చేయాలని సీపీఎం నాయకులు అశోక్, సత్యం, నవీన్, నర్సింహా, వెంకటయ్యలు శనివారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆటో తోలుతూ జీవనం సాగిస్తున్న వెంకటయ్యపై దొంగతనం నిందమోపి ఇష్టానుసారంగా కొట్టి చిత్ర హింసలకు గురిచేయడం దారుణమన్నారు. ఓసారి విచారణ పేరుతో కొట్టిన పోలీసులు మరోసారి ఫోన్ చేయడంతో చేయని తప్పుకు చిత్ర హింసలు పెడుతున్నారని, మళ్లీ కొడతారని భావించి భార్యకు ఫోన్ చేసి చెప్పి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఈ ఘటనపై ఉన్నాతాధికారులు పూర్తి విచారణ జరిపి ఎస్సైని సస్పెండ్ చేయాలని, మృతిడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

హామీలు అమలు చేయాలి

అచ్చంపేట, మే 18: రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసి మాట నిలబెట్టుకోవాలని సింగిల్‌విండో డైరెక్టర్ శంకర్‌మాదిగ, బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు కుంభం ప్రవీణ్‌కుమార్ శనివారం ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఆరు గ్యారెంటీలను పక్కన పెట్టి రుణమాఫీ అంశాన్ని తెరపైకి తెచ్చారని తెలిపారు. రుణమాఫీతో పాటు ఆరు గ్యారెంటీలను అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని , రైతులు పండించిన వరి ధాన్యానికి రూ. 500 బోనస్ ఇచ్చి మాట నిలబెట్టుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించాలని, అందరికీ రేషన్‌కార్డులు అందించాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కల్వకుర్తి, మే 18: కల్వకుర్తి పట్టణంలోని బలరాంనగర్ కాలనీకి చెందిన బత్తిని తిరుపతిరెడ్డి, సంజాపూర్ గ్రామానికి చెందిన సమతమ్మ అనారోగ్యంతో కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారు జామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ వైర్మన్ ఎడ్మ సత్యం బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట వైస్‌చైర్మన్ షాహెద్, జంగయ్య, తిరుపతయ్య, మల్లేశ్ ఉన్నారు.

రేపటి నుంచి వైద్య శిబిరం

వంగూరు, మే 18 : మండలంలోని డిండిచింతపల్లిలో ఈనెల 20 నుంచి 28వ తేదీ వరకు గ్రామానికి చెందిన ఇందుర్తి కుటుంబం, శంకర నేత్రాలయ కంటి దవాఖాన చెన్నై వారి ఆధ్వర్యంలో ఉచిత మొబైల్ కంటి పొర శస్త్ర చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఇందుర్తి హనుమంత్‌రెడ్డి శనివారం తెలిపారు. ప్రపంచ స్థాయి అత్యాధునిక మొబైల్ వాహనంలో కంటి ఆపరేషన్ నిర్వహిస్తామన్నారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సర్పంచ్ పదవిని ఎస్సీలకు కేటాయించాలి

సమావేశంలో మాట్లాడుతున్న బంగారయ్య

లింగాల, మే 18: మండలంలోని అంబట్‌పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి వచ్చే ఎన్నికల్లో ఎస్సీలకు కేటాయించాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు బంగారయ్య డిమాండ్ చేశారు. శనివారం దళిత సంఘాల నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూపొందించిన 10 సంవత్సరాల కాల పరిమితి (రెండు పర్యాయాలు) రిజర్వేషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం తగదన్నారు. కొత్త రిజర్వేషన్లు అమలు చేసి గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

మహిళ కిడ్నాప్

తిమ్మాజిపేట, మే 18 : మండలంలోని మారేపల్లికి చెందిన ఓ మహిళ కిడ్నాప్‌కు గురైనట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. ఎస్సై కథనం మేరకు గ్రామానికి చెందిన మొట్ట హంసమ్మ (52) ఇటీవల తన తల్లికి కాలు విరగడంతో సపర్యలు చేసేందుకుగానూ తల్లిగారి ఊరైన పెద్దరేవల్లి కి వెళ్లింది. తిరిగి శుక్రవారం స్వగ్రామమైన మారేపల్లికి రాగా అదే రోజు మధ్యాహ్నం కొందరు హంసమ్మపై దాడి చేసి బొలేరోలో తీసుకెళ్లారు. ఈ విషయాన్ని స్థానికులు మహబూబ్‌నగర్‌లో ఉంటున్న హం సమ్మ కూతురు శిరీషకు సమాచారం ఇచ్చారు. దీంతో ఆమె తల్లి ఫోన్‌కు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ రావడంతో తెలిసిన వారిని విచారించినా ఫలితం లేకపోవడంతో శనివారం పోలీసులను ఆశ్రయించింది. పెద్దరేవల్లి, మారేపల్లికి చెందిన నలుగురి